ప్రజాశక్తి

గురువారం 11 మే 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



మాట్లడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టర్

జిల్లాలో వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజా పరిషత చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధికారులను ఆదేశించారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్‌పి స్థాయి సంఘాల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజాప్రతినిధులు సూచించిన విధంగా బోర్లకు మరమ్మతులు చేయాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

నీళ్ళు పూర్తి స్థాయిలో తీసుకు రావాలి
- చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం

జులైలో నీరు ఇవ్వటానికి షెడ్యూల్ ఏమైనా ఇచ్చారా అని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం నీరు వదిలితే ఆర్‌డబ్ల్యుఎస్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ కలిసి పని చేయాలన్నారు. బోర్లకు మరమ్మతులు చేయించాలని, నీళ్ళు పూర్తి స్థాయిలో తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హౌసింగ్ అధికారులు స్థానిక జగనన్న ఇళ్ళ స్థల కేటాయింపులపై కూడా దృష్టి పెట్టాన్నారు. సరైన స్థలాలు కాకపోతే కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా లెవలింగ్ కావడం లేదని తెలిపారు. ఇంకొల్లు జడ్‌పిటిసి భవనం శ్రీలక్ష్మి మాట్లాడుచూ జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరై పూర్తి చేసిన పనులకు బిల్లులు ఎందుకు సంబంధిత అధికారులకు పంపటం లేదని ప్రశ్నించారు. బాపట్ల జిల్లాకు సంబంధించి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు హాజరు కాకపోవుటంపై సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా అధికారులు ఎందుకు హాజరు కాలేదని జడ్‌పి చైర్‌పర్సన్ ప్రశ్నించారు. గైర్హాజరైన అధికారులను సంజాయిషీ కోరవలసినదిగా జడ్‌పి ▶ 2లో

కోవిడ్ కార్మికుల శ్రమ దోపిడీ

- ఒకే పనికి మూడు రకాల వేతనాలు
- మూడున్నరేళ్లుగా రోజువారీ కూలీలుగానే చూపిస్తూ దోపిడీ
- ఆప్కాస్‌లో చేర్చమని వేడుకుంటున్నా పట్టించుకోని అధికారులు, పాలకులు



ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కోవిడ్ కార్మికుల కష్టాన్ని ఒంగోలు నగరపాలక సంస్థ దోచేస్తుంది. ఒకే రకమైన పనిచేస్తున్న కార్మికులకు ఒకే రకం వేతనం ఇవ్వకుండా వివక్ష చూపిస్తోంది. పని ఒక్కటే అయినా కార్మికులకు జీతాలు చెల్లింపుల విషయంలో మూడు నాల్కుల ధోరణి ప్రదర్శిస్తోంది. పర్యావసానంగా ఒక్కో కార్మికుడు నెలకు అక్షరాల రూ.9వేల వంతున వేతనం కోల్పోతున్నాడు. శ్రమదోపిడీకి గురవుతున్నాడు. ఈ తరహా దోపిడి దాదాపు ముడున్నరేళ్లుగా కొనసాగుతోంది. అయ్యా.. తమకి న్యాయం చేయండని కార్మికులు వేడుకుంటున్నా అటు అధికారులు, ఇటు పాలకవర్గం వారి వైపు చూడటడం లేదు.

శ్రమ దోపిడీ ఇలా ...

2019 కోవిడ్ సమయంలో నగరపాలక సంస్థలో పారిశుధ్య పనులు చేసేందుకు గాను రోజువారి కూలీలుగా అప్పట్లో 50 మందిని విధుల్లోకి తీసుకున్నారు. ఇప్పుడు వారి సంఖ్య 75కు చేరింది. వీరికి రోజుకు రూ.400 కూలీ చొప్పున నెలకు రూ.12వేలు ఇచ్చేలా ఒప్పందం చేసుకొని కాంట్రాక్టర్ ద్వారా వర్కర్లను నియమించుకున్నారు. రోడ్లు చిమ్మడం, కాల్వలు తీయడం తీయడం వీరి పని. పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను 2020లో 581మందిని ప్రభుత్వం ఆప్కాస్‌లో చేర్చింది. వారి వేతనం నెలకు రూ.15వేలు. హెల్త్ అలవెన్స్ కింద మరో రూ.6వేలు నెలవారి చెల్లిస్తున్నారు. అంటే ఆప్కాస్‌లో ఉన్న పారిశుధ్య కార్మికులకు నెలకు జీతం, హెల్త్ అలవెన్స్ కలిపి రూ.21వేలు చెల్లిస్తున్నారు. అదే కోవిడ్ పద్దతిలో పనిచేసే కార్మికులకు నెలకు వేతనం కేవలం రూ.12వేలే ఇస్తున్నారు. ఇద్దరు కార్మికులు ఒకే రకం పని రోజుకు 8గంటలు చేస్తున్నా జీతంలో మాత్రం నెలకు రూ.9వేల వ్యత్యాసం చూపిస్తున్నారు. కేవలం కోవిడ్ విధుల కోసం తీసుకున్నామనే సాకుతో కార్మికులకు వేతన సవరణ చేయకుండా వారి జీవితాలు, జీతాలతో చెలగాటం ఆడుతున్నారు.

శ్రమదోపిడీకి గురవుతున్న కార్మికులు....

నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో మూడు రకాల కార్మికులు పనిచేస్తున్నారు. ఒకటి రెగ్యులర్ కార్మికులు (ప్రభుత్వ ఉద్యోగులు), వీరు 95మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వ నిబంధనలు, సీనియారిటి, స్కేల్స్ ప్రకారం వేతనాలు ఇస్తున్నారు. ▶ 2లో

యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి

కలెక్టర్ దినేష్ కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ ఖుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

యువతలో నైపుణ్యాలవద్ధికి, ఉద్యోగ అవకాశాలకు అప్రెంటిస్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. స్థానిస ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఔత్సాహికుల శిక్షణాభివద్ధి కేంద్ర మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 7వ జాతీయ అప్రెంటిసిప్ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి లభించేలా అప్రెంటిస్ షిప్ అవకాశం కల్పించాలని తెలిపారు. పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని పొందే నైపుణ్యాలు విద్యార్థులకు లేకపోవడం బాధాకరమన్నారు. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు లకు వత్తి నైపుణ్య శిక్షణలిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. అప్రెంటిస్ షిప్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి ఏటా 4,000 మంది విద్యార్థులు ఐటిఐ విద్యా సంస్థలలో, మరో 6,000 మంది పాలిటెక్నిక్ విద్యను పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారని వివరించారు. వారంతా ఆశించిన స్థాయిలో నైపుణ్యాలు లేక ఉద్యోగాలు పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో నైపుణ్యాలు ఉన్నవారికి ఎంతో డిమాండ్ ఉందన్నారు. ఏయే రంగాలపై విద్యార్థులు ఉత్సాహంగా ఉన్నారో, జిల్లాలోని పరిశ్రమలలో ఉద్యోగ ఖాళీలను గుర్తించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా ఇలాంటి వర్క్ షాపులు నిర్వహించాలని సూచించారు. ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోవడంతో యువత అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. యువత ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. నైపుణ్యాలపై శిక్షణ పొందాల్సిన అవసరతను వివరించాలన్నారు. 30 మంది ఉద్యోగులు ఉన్న ప్రతి పరిశ్రమలోనూ అప్రెంటిస్ షిప్ కార్యక్రమాలు ప్రతి ఏటా పరిశ్రమల యాజమాన్యాలు నిర్వహించాలని ఆయన సూచించారు. యువతలో నైపుణ్యాలను వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కషి చేస్తున్నాయని, ఔత్సాహిక నైపుణ్యాభివద్ధి మంత్రిత్వశాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు పి. చంద్రమౌళి తెలిపారు. సాంకేతిక విద్యను పూర్తి చేసిన వారంతా ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా జిల్లా యంత్రాంగం సహకరించాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు, అప్రెంటిస్ షిప్ నిర్వహణకు ముందుకు రావాలన్నారు. ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు విద్యుత్ శాఖలో అప్రెంటిస్‌షిప్ నిర్వహించేలా అధికారులు సహకరించాలని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రధానాచార్యులు ఎం.నాగేశ్వరరావు తెలిపారు. అధికారులు, పరిశ్రమల యాజమాన్యం సహకరిస్తే విద్యార్థుల జీవితాలు మెరుగుపడతాయని వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మధుసూధన్ రెడ్డి, ఎపిఐఐసి జెడ్ఎం జె.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. భరద్వాజ్, కె. సుబ్బారావు, వి.కళ్యాణ్, ఎ. కష్ణకుమార్, పివి. రమణారెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఐటిఐ కళాశాలల ప్రధానాచార్యులు, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ అధికారులు

ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

- రూ15 వేల నగదు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు
- స్టాంప్ రైటర్ సైతం అరెస్టు

ప్రజాశక్తి-కంభం రూరల్

రూ.15 వేల లంచం తీసుకుంటూ కంభం సబ్ రిజిస్ట్రార్, ఓ స్టాంప్ రైటర్ ఏసీబీ అధికారు లకు చిక్కారు. కంభం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. అందిన వివరాల ప్రకారం...కంభం మండలం కందులపురం గ్రామానికి చెందిన సాకం కృష్ణా రంగారెడ్డి అనే రైతు 205 గజాల భూమిని తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించేందుకు స్టాంప్ రైటర్ శ్రీ రామ చంద్రుడు అలియాస్ రామును ఆశ్రయించాడు. ఆయన రూ.45 వేల నగదును డిమాండ్ చేశాడు. చివరికు రూ. 15 వేలు ఇవ్వాలని కోరాడు. ఈనెల 8 కష్ణ రంగారెడ్డి 14400 యాప్ ద్వారా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అందులో భాగంగా ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. స్టాంప్ రైటర్ శ్రీరామచంద్రుడు అలియాస్ రాము సబ్ రిజిస్టర్ ఎస్ శ్రీరామ్మూర్తి రూ. 15 వేల నగదును లంచంగా ఇస్తుండగా ఏసీబీ రెడ్ హ్యాండ్‌గా పట్టుకొని కోర్టుకు తరలించినట్లు ఏసీబీ డిఎస్‌పి తెలిపారు. ఏసీబీ దాడుల గురించి తెలియడంతో ఉలిక్కి పడిన స్టాంప్ రైటర్లు తమ దుకాణాలు మూసేసి పరారీ అయ్యారు. స్టాంప్ రైటర్లే సబ్ రిజస్టర్ కార్యాలయంలో దళారులు గా వ్యవహారిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. స్టాంప్ రైటర్ల ఆస్తులు, బ్యాంకు నిల్వల పె ఏసీబీ అధిరారులు నిర్వహిస్తే ఇప్పటి వరకూ చోటు చేసుకునన అక్రమాలు బయట పడతాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

పొగాకు రైతుల ఆందోళన

ప్రజాశక్తి-మద్దిపాడు

జిల్లాలో పొగాకు కొనుగోళ్లలో వెల్లంపల్లి బోర్డు వెనుకబడి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. 55 రోజులు వెల్లంపల్లి బోర్డు పొగాకు కొనుగోలు చేసింది. 9 పొగాకు కంపెనీలు మాత్రమే కొనుగోలులో పాల్గొన్నాయి. సరాసరి పొగాకు కిలో ధర 190 రూపాయల 82 పైసలుగా నమోదు అయింది. ఒంగోలు ఒకటో వేలం కేంద్రంలో సరాసరి పొగాకు కిలో ధర రూ.193-87 పైసలు కాగా ఒంగోలు రెండో వేలం కేంద్రంలో రూ.193-95 పైసలు కాగా టంగుటూరు వేలం కేంద్రంలో సరాసరి పొగాకు కిలో రూ.194-99 పైసలు, కొండపిలో కిలో పొగాకు సరాసరి ధర రూ.196-17 పైసలుగా నమోదు అయ్యింది. పొగాకు వేలం కేంద్రాలలో వెల్లంపల్లి బోర్డులో సరాసరి ధర తక్కువ పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని అన్ని పొగాకు బోర్డు లలో 10 కంపెనీల నుంచి 19 దాకా పొగాకు కొనుగోళ్లలో పాల్గొంటే వెల్లంపల్లిలో 9-10 కంపెనీలు మాత్రమే కొనుగోలు చేస్తున్నాయి. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెబుతున్న అధికారులు ఆచరణలో మాత్రం అమలు లేదని అంటున్నారు. 55 రోజులు వెల్లంపల్లి బోర్డు పొగాకు కొనుగోళ్లలో తీవ్రంగా నష్ట పోయామని రైతులు వాపోతున్నారు.



వెల్లంపల్లి పొగాకు బోర్డు

కోవిడ్ కార్మికుల శ్రమ దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

రెండు ఆప్కాస్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికులు వీరు 681మంది ఉన్నారు. వీరికి గతంలో రూ.11 వేల వేతనం ఉండేది. జగన్ సర్కార్ వచ్చిన తరువాత దాన్ని రూ.12 వేలు చేశారు. తరువాత కార్మికులు తమను రెగ్యులర్ చేయమని ఉద్యమించి సమ్మె చేశారు. దీంతో ప్రభుత్వం వారిని ఆప్కాస్‌లో చేర్పి 2020 సంవత్సరం నుంచి వేతనం రూ.15వేలు చేసి, అదనంగా హెల్త్ అలవెన్స్ కింద మరో రూ.6 వేలు ఇస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం జీఓనెంబర్ 7ను విడుదల చేసింది. మూడు కోవిడ్‌లో పనిచేసే కార్మికులు. వీరు 75మంది ఉన్నారు. వీరికి నెలకు కేవలం రూ.12వేలు మాత్రమే జీతం ఇస్తున్నారు. ఒకే విభాగంలో ఒకే రకం పనిచేసే పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా, కాంట్రాక్టు కార్మికులుగా, డైలీ లేబర్‌గా విభజించి శ్రమదోపిడీ చేస్తున్నారు.

రూ.15 వేలు ఇవ్వడానికి అవకాశం ఉన్నా....

కోవిడ్ కార్మికులను మొదట్లో ఆరు నెలలు మాత్రమే విధుల్లోకి తీసుకునేలా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సర్క్యులర్ ఇచ్చింది. తరువాత కొన్ని చోట్ల వీరిని తొలగించారు. కొన్నిచోట్ల ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఒంగోలు నగరపాలక సంస్థలో పెరిగిన నగర విస్తీర్ణం, జనాభా, ఇళ్లకు అనుగుణంగా కార్మికులు అవసరం కాబట్టి 75మంది కార్మికులను ఇంకా కొనసాగిస్తున్నారు. వీరి సంఖ్యను రానున్న రోజుల్లో 150కి పెంచాలనే ప్రతిపాదన కూడా ఉంది. ప్రస్తుతం 100కు పెంచుకునేలా ఇటీవల జరిగిన కౌన్సిల్ మీటింగ్‌లో తీర్మానం కూడా చేశారు. పెరిగిన జనాభాకు, నగరానికి అనుగుణంగా కార్మికులను పెంచాలనే నిర్ణయం హర్షనీయమే. అయితే జీవో నెంబర్ 7ని అనుసరించి వీరికి నెలకు రూ.15వేలు వేతనం ఇవ్వడానికి అవకాశం ఉంది. కౌన్సిల్ తీర్మానం చేసి వీరికి నెలకు రూ.15వేలు వేతనం ఇవ్వవచ్చని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఇది పాలకవర్గం చేతిలోపని. తరువాత ఆప్కాస్‌లో చేర్చే విషయం కలెక్టర్ ఆమోదంతో ప్రభుత్వానికి పంపాలి. ఆప్కాస్‌లో చేర్పితే వారికి కూడా నెలకు రూ.15వేల వేతనం, హెల్త్ అలవెన్స్ వర్తిస్తుంది. అధికారులు, పాలకులు ఈపని చేయడం లేదు. కార్మికుల సంఖ్యను పెంచుకోవాలని కౌన్సిల్‌లో తీర్మానించిన పాలకవర్గం వారి జీతాల పెంపు విషయం మాత్రం పట్టించుకోలేదు.

సందట్లో సడేమియాలా....

కోవిడ్ కార్మికుల సరఫరా టెండర్‌ను ప్రతి మూడు, ఆరు మాసాలకు కొనసాగిస్తున్నారు. తాజాగా వీరి సంఖ్యను 150కి చేర్చాలనే ప్రతిపాదన రావడంతో ముందుగా 100కి పెంచేలా కౌన్సిల్ తీర్మానం చేశారు. ప్రస్తుతం ఉన్నది 75మంది కార్మికులే కాబట్టి మిగిలిన 25మంది కార్మికులను ఎవరిని పనిలో పెట్టుకోవాలనే విషయంపై పాలకవర్గం పెద్దలు ఈపాటికే కన్నేశారు. వారి ఇష్టం వచ్చిన వారిని పనిలో పెట్టుకునేలా పథక రచన చేశారు. దీంతో కొంతమంది కార్పొరేటర్లు కూడా తమకూ కొంతమంది కార్మికులను పెట్టుకునే అవకాశం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే, మేయర్‌ను సంప్రదించడంతో కోవిడ్ కార్మికుల జాబితాను 150కి చేర్చే కసరత్తు ప్రారంభమైనట్లు తెలిసింది. కార్మికుల జాబితా తయారీలో భారీ రాజకీయం నడుస్తున్నట్లు సమాచారం. సందట్లో సడేమియాలా కొంత మంది నేతలు ఈ నియామకాల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పేరు కోవిడ్ కార్మికులే అయినా తరువాత ఆప్కాస్‌లో చేర్పితే నెలకు రూ.21వేల వేతనం వస్తుందని, ప్రభుత్వం దయతలిస్తే ప్రభుత్వ ఉద్యోగులు కూడా అవుతారని ఆశచూపి మరీ డబ్బులు దండుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.

కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలి:

శ్రీరామ శ్రీనివాసరావు, సిఐటియు

కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలి. ఈవిషయం మీద తాము ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు. జీఓ నెంబర్ 7ప్రకారం వారికి నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. రూ.6 వేలు హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని ఆయన అన్నారు. కార్మికుల నియామకాల్లో రాజకీయ సిఫార్సులను పక్కన పెట్టి నిజంగా రోడ్లు చిమ్మి కాల్వలు తీసే సత్తా ఉన్న కార్మికులను పనిలో పెట్టుకోవాలన్నారు. కోవిడ్ కార్మికుల జీతం నెలకు రూ.15 వేలు ఇచ్చేలా తక్షణమే కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

వెంకటేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-సంతనూతల పాడురూరల్

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఇస్తర్ల వెంకటేశ్వరరావు సంస్మరణ కార్యక్రమం మండలంలోని కామేపల్లివారిపాలెంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్‌కే మాబు కంకణాల ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు షేక్ మస్తాన్, ఏ శేషయ్య సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, చంద్రపాలెం సర్పంచ్ బొడ్డు రామారావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ యు వసంతరావు, వివిధ గ్రామాల నాయకులు దమ్మాల శ్రీనివాసరావు, పైడి యుగంధర్, మెండా చిట్టిబాబు మెండా క్లైమెంట్ జోన్స్ బాబు, మార్పుడి శ్రీనివాసరావు, మార్పుడి అంజయ్య, డాక్టర్ జి ఆంజనేయులు, కోతి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



వైభవంగా వెంకటేశ్వర కళ్యాణం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణం బుధవారం వేదపండితుల సమక్షంలో దేవస్థానం కమిటి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణాన్ని ఒమ్మెవరం గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు. అనంతరం వేలాదిమందికి అన్నదానం

60 శాతం రాయితీతో పశువుల దాణా

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

వేసవికాలంలో పశుగ్రాస కొరతను అధిగమించేందుకుగాను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా 60 శాతం రాయితీపై అత్యంత పోషక విలువలు కలిగిన టీఎంఆర్ పశువుల దాణాను రైతులకు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ కే బేబీరాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల దాణా అసలు ధర కిలో రూ.15.90 కాగా రైతులకు రూ.6.50 రూపాయలకు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఒక రైతు ఒకేసారి 1800 కిలోల దాణాను పొందే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.



డాక్టర్ బేబిరాణిచ

పాస్‌పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా కనిగిరి మండలం భూతంవారిపల్లికి చెందిన ఆరికట్ల అమర్‌నాథ్ తండ్రి బ్రహ్మయ్యకు చెందిన పాస్‌పోర్ట్ ఎస్ 7923098 03-05-2023న రాత్రి హైదరాబాదు నుంచి కనిగిరికి కావేరీట్రావెల్స్ బస్‌లో వస్తుండగా బ్యాగు లోనించి జారిపడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఆరికట్ల అమర్‌నాథ్
తండ్రి బ్రహ్మయ్య
భూతంవారిపల్లి, కనిగిరి మండలం,
ప్రకాశంజిల్లా
ఫోన్‌నెం : 9542128249

UNDER ORDER XXI RULE 64 & 66 OF CPC
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 131/2015
O.S.No. 6/2001

సిండికేట్ బ్యాంక్ (ప్రస్తుతం కెనరా బ్యాంక్), టంగుటూరు బ్రాంచ్, టంగుటూరు, బ్యాంక్ తరపున బ్రాంచ్ మేనేజర్ - DHR

Vs

M/s. **నవజ్యోతి ట్రైర్స్, నవజ్యోతి ట్రైర్స్** తరపున ప్రొ॥ **శింగమనేని వెంకట శ్రీరామ మూర్తి** మరియు ఇతరులు - JDR

To,
(JDR6) **శింగమనేని వెంకట శ్రీరామ మూర్తి,** S/o లేట్ వెంకటేశ్వర్లు, పాలేటిపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు E.P. లోని పరిహారం E.P. షెడ్యూల్ వేలం కోరి నీ మీద ఇ.పి. దాఖలు చేసియుండుట వలన నీవు స్వయంగా కాని, నీ నుంచి సంపూర్ణంగా సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కాని సదరు E.P. ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే12/05/2023** దిన E.P. వాయిదా వేయబడి యున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెడుట హాజరై నీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొన వలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేది యందు నీవు హాజరు కాని యెడల మీ పరోక్షమున పై E.P. తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 12-05-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
టి. గోపాలకృష్ణమూర్తి
DHR తరపు లాయరు

8జనీటి ఎద్దడి నివారణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సిఇఒను ఆదేశించారు. చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడుచూ జలసిరి బోర్లు మంజూరు కోసం ప్రతిపాదనలు పెట్టి ఆరు నెలలు దాటినా మంజూరు కాలేదని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల దృష్టికి తెచ్చారు. 3వ స్థాయి సంఘ సమావేశానికి యన్నాబత్తిన అరుణ, 5 వ స్థాయి సంఘ సమావేశానికి మారెడ్డి అరుణ కుమారి, 6వ స్థాయి సంఘ సమావేశానికి చుండి సుజ్ఞానమ్మ అధ్యక్షత వహించారు. అజెండా ప్రకారం ముందుగా 2వ స్థాయి సంఘ సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖపై, 1 మరియు 7 వ స్థాయి సంఘాలైన పనులు, ఆర్థిక విషయాలపై జరిగిన సమీక్షకు 3 జిల్లాలకు చెందిన సంబంధిత అధికారులు హాజరై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. జడ్‌పి స్థాయి సంఘాల సమావేశంలో జడ్‌పి సిఇఒ బి.జాలిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, జడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే మహా యజ్ఞం: ఎమ్మెల్యే బలరాం

ప్రజాశక్తి-చీరాల

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో మెలగాలని ఏపి ప్రభుత్వం దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో 108 కుండములలో లక్ష్మీ మహాయజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో విజయవాడలో ఈ నెల 12 నుంచి వరకు నిర్వహించుచున్న శ్రీ లక్ష్మీ మహాయజ్ఞం కార్యక్రమానికి సంబంధించిన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులతోపాటు బాపట్ల జిల్లా దేవదాయ, ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం పానకాలు మాట్లాడారు. 12వ తేదీ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉదయం 8.30 గంటలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో లక్ష్మీ మహా యజ్ఞం ప్రారంభమముతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం విశేష పూజలతోపాటు భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. ఈ యజ్ఞంలో చీరాల నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని, పురపాలక సంఘ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, బాపట్ల, చీరాల ఎండోమెంట్ ఆఫీసర్లు వెంకటేశ్వరరావు, జీవీఎల్ కుమార్, ఒకటో పట్టణ సీఐ మల్లిఖార్జునరావు తాడివలస దేవరాజ్, మల్లిఖార్జునప్రసాద్, దిట్టకవి వాసుదేవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: ఆంధ్ర రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం శ్రీ లక్ష్మీ మహాయజ్ఞం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ప్రజలందరూ యజ్ఞంలో పాల్గొనాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మే 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. అదే విధంగా శ్రీ స్వామి వార్ల కల్యాణ మహొత్సవం 12వ తేదీ విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవం, 13వ తేదీ ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహొత్సవం, 14వ తేదీ అన్నవరం రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వార్ల కల్యాణోత్సవం, 15వ తేదీ శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కల్యాణోత్సవం, 16వ తేదీ సింహాచలం వరహాలక్ష్మి నరసింహస్వామి వార్ల కళ్యాణోత్సవం, 17వ తేదీ మహా పూర్ణహుతి జరుగుతుందని ఎంపీ తెలిపారు. యజ్ఞ సంకల్పం కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ పాల్గొంటారని తెలిపారు. ప్రతిరోజు పూజ్య పీఠాధిపతుల అనుగ్రహ భూషణం, ప్రముఖ ప్రవచనకర్తల ఆధ్యాత్మిక ప్రవచనాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో దేవదాయ శాఖ అధికారులు మేకా సాంబశివరావు, పాపని రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

వేమూరు: ఈ నెల 12 నుం 17 వరకు విజయవాడలో జరిగే చండి రుద్రరాజ శ్యామల సుదర్శన సాహితీ లక్ష్మీ మహా యజ్ఞానికి భట్టిప్రోలు నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చెయ్యాలని ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి కోరారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ విజయవాడ ఇందిరా పార్కులో ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాల్గొంటున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎండోమెంట్ ఈఓ దివి అప్పలచార్యులు, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.



పోస్టర్‌ను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బలరాం



పిడుగుపాటుకు జీవాలు మృతి

ప్రజాశక్తి-కొమరోలు: కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామం సమీపంలో మందల నడవ దగ్గర పిడుగుపాటుకు గుర్రై తంబళ్లపల్లి నాగం రాజి కృష్ణకు చెందిన మూడు మేకలు, ఒక గొర్రె చనిపోయాయి. ఈ రైతుకు సుమారు 80 వేల రూపాయలు నష్టం జరిగినది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్ పశు నష్ట పరిహారం పథకం రైతులకు ఉపయోగకరంగా ఉన్నది కానీ ఈ సంవత్సరం జనవరి 1 నుంచి పథకాన్ని నిలిపివేశారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లాలో ఈ మధ్యకాలంలో అనేక ప్రాంతాలలో పిడుగులు పడి, కుక్కల దాడుల్లో, వివిధ రకాల రకాల జబ్బులు వలన, వందలాది జీవాలు మరణించాయి. ఉదాహరణకు మద్దిపాడు మండలం బూరేపల్లిలో కుక్కల దాడిలో 45 జీవాలను మృతి చెందాయి. పెద్దారవీడు మండలం, కొనకనమిట్ల మండలం, పొదిలి మండలాల్లో పిడుగుల పడి వందలాది జీవాలు చనిపోయాయి. రైతులు నష్టపోయినప్పుడు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం లేదు. కాబట్టి తక్షణమే వైఎస్సార్ పశు నష్టపరిహారం పథకాన్ని పునరుద్ధరించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

వైసిపి నాయకుడు రాధాకృష్ణ మృతి

ప్రజాశక్తి-పంగులూరు



మండలంలోని అలవలపాడు గ్రామ వైసీపీ నాయకుడు మొనపాటి రాధాకృష్ణ(50) అంత్య క్రియలు బుధవారం మధ్యాహ్నం పూర్తయ్యాయి. మంగళవారం రాధాకృష్ణకు గుండెపోటు రావడంతో, ఆయనను ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. రాధాకృష్ణ మృతదేహాన్ని బుధవారం సాయంత్రానికి స్వగ్రామమైన అలవలపాడుకు తీసుకు వచ్చారు. అయితే ఉద్యోగ నిమిత్తం కలకత్తాలో ఉంటున్న అతని కుమార్తె నక్కల ఐశ్వర్య, అల్లుడు బుధవారం అలవలపాడు రావడంతో కుటుంబ సభ్యులు బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. రాధాకష్ణ గత 25 సంవత్సరాల నుంచి గ్రామస్థాయి రాజకీయాల్లో ఉన్నారు. అద్దంకి మాజీ శాసనసభ్యుడు బాచిన చెంచు గరటయ్యకు ముఖ్య అనుచరుడుగా ఉంటూ, వైసిపి ఏర్పాటు చేసినప్పటి నుంచి ఆ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ వచ్చారు. రాధాకృష్ణకు భార్య వరలక్ష్మి, కుమారుడు అభినవ్, కుమార్తె ఐశ్వర్య ఉన్నారు. వరలక్ష్మి అలవలపాడు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్నారు. గుండెపోటుతో మరణించిన రాధాకృష్ణ మృతదేహాన్ని, అద్దంకి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.


పాలిసెట్ ప్రశాంతం

ప్రజాశక్తి-బాపట్ల: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలు బాపట్ల జిల్లాలో బుధవారం ప్రశాంతంగా జరిగాయి. బాపట్ల ఐదు కేంద్రాల్లో 1,668 మంది హాజరు కావాల్సి ఉంది. 188 మంది గైర్హాజరయ్యారు. అద్దంకి ఐదు కేంద్రాల్లో 887 హాజరు కావాల్సిఉండగా 811 మంది హాజరయ్యారు. రేపల్లె నాలుగు కేంద్రాల్లో 662 మంది హాజరు కావాల్సి ఉండగా 591 మంది హాజరయ్యారు. మొత్తంగా జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో బాలురు 2,115 మందికి 1,921 మంది హాజరు కాగా 91 శాతం హాజరు నమోదయింది. బాలికలు 1,292 మంది హాజరు కావాల్సి ఉండగా, 1,145 మంది పరీక్షలకు హాజరయ్యారు. మొత్తంగా 89 శాతం హాజరు నమోదు అయిందని జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ ఏవి ప్రసాద్ తెలిపారు.

పాతమాగులూరులో చర్చి ప్రారంభం

ప్రజాశక్తి-సంతమాగులూరు

క్రీస్తు బోధనలను అనుసరించి ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడుచుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని పాతమాగులూరు గ్రామం ఎస్సీ కాలనీలో, పాస్టర్ ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో కాలనీవాసులు నిర్మించుకున్న నూతన తెలుగు బాపిస్టు చర్చిని రవికుమార్ ప్రారంభించారు. అనంతరం నూతన చర్చిలో పాస్టర్ ఇమ్మానియేల్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో రవికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి జిర్రా బాబురావు, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, జిర్రా లాజర్, పత్తిపాటి వీరయ్య, చేవూరి వాసురెడ్డి, ధూపాటి ఏసోబు, మాదాల సుబ్బారావు, కొనికి శ్రీను, కోటి తదితరులు పాల్గొన్నారు.



పగులగొట్టిన తాళం

అంకాళమ్మ ఆలయంలో దొంగతనం

ప్రజాశక్తి-గిద్దలూరు: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామపంచాయతీ అంకాళమ్మ పల్లి అంకాళమ్మ దేవస్థానంలో మంగళవారం రాత్రి దొంగలు పడ్డారు. దేవస్థానంలోకి చొరబడ్డ దొంగలు ఒక వెండి కిరీటం, తాళిబొట్టు దొంగిలించారని దేవస్థాన నిర్వాహకులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సాగర్ నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం

మంత్రి సురేష్ చొరవతో..

నాయుడుపాలెం చేరిన సాగర్ జలాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలంలోని నాయుడుపాలెం గ్రామ ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి తీర్చాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను అక్కడి దళితులు విన్నపించారు. స్పందించిన మంత్రి సురేష్ తక్షణం పైప్‌లైన్ ద్వారా ముటకుల మంచినీటి పథకం నుంచి సాగర్ జలాలను నాయుడుపాలెం ఎస్సీ కాలనీకి అందించాలని సర్పంచ్ ఆవుల కోటిరెడ్డితో పాటు అధికారులను అదేశించారు. దీంతో అధికారులు, సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి సమిష్టి కషితో పైపులైన్ నిర్మాణానికి మరమ్మతులు చేపట్టారు. ఎట్టకేలకు సాగర్ జలాలను ఎస్సీ కాలనీకి రప్పించి పైపులైన్ ద్వారా ఆ కాలనీ వాసులకు అందించారు. నీటి సమస్య పరిష్కారానికి కషి చేసిన మంత్రి సురేష్‌ను కాలనీ వాసులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ కె దాసు, వైసిపి మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, నాయుడుపాలెం, చాపలమడుగు సర్పంచ్‌లు ఆవుల కోటిరెడ్డి, సత్తిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ గాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధ్యాపకులు

పుస్తక పఠనంతో విజ్ఞానం

ప్రజాశక్తి-చీరాల

పుస్తక పఠనంతో విజ్ఞానం సొంతం చేసుకోవచ్చని గ్రంథపాలకురాలు డి ధనమ్మ అన్నారు. వేసవి తక్షణ శిబిరంలో భాగంగా బుధవారం మూడో రోజు పిల్లలకు నీతికథలు, పంచతంత్ర కథలు చదివించి మరలా తిరిగి వారిచేత చెప్పించారు. అనంతరం పేపర్ క్రాఫ్టును జడ్పీహెచ్ఎస్ చినగంజాం ఉపాధ్యాయులు డి హేమంతకుమార్ చేయించారు. తదుపరి విద్యార్థులచేత క్యారమ్స్, చెస్ తదితర ఆటలను ఆడించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న మంత్రి నాగార్జున

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు హైస్కూల్ గ్రౌండ్‌లో త్వరలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో క్రికెట్ టోర్నమెంటు యువతకు ప్రోత్సాహంగా ఉంటుందని, తద్వారా ఆరోగ్యంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.



చిన్నారులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

చిన్నారులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండలం గోవాడ గ్రామ వాస్తవ్యులు మండవ ధనుంజయ్ రజని దంపతుల కుమారుని నూతన వస్త్ర బహుకరణ వేడుక సింగరకొండలోని కమ్మ సత్రంలో జరిగాయి. ఈ వేడుకకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై చిన్నారులు అవినాష్, బాలాజీలకు ఆశీస్సులు తెలిపారు. పట్టణంలోని 19వ వార్డు వాసి దామ వంశీ రెండు రోజుల క్రితం గుండెపోటుతో హఠాన్మరణం చెందగా బుధవారం శాసన సభ్యులు రవికుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వంశీ మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ సేవలపై ప్రోగ్రాం మేనేజర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతతో కూడిన ధృవ పత్రాలను bapatla.ap.gov.recrutment ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాంట్రాక్టు విధానం ద్వారా వేతనం చెల్లిస్తారని విజయమ్మ ఆ ప్రకటనలో తెలిపారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చెరుకుపల్లి నిజాంపట్నం మండలాల పరిధిలో మొత్తం పది అంగన్‌వాడీ ఆయా పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలని పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయ తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులను పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. జనవరి 2023 నాటికి 21 సంవత్సరాలు దాటిన, 35 సంవత్సరాల లోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తప్పనిసరిగా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.



నిజాంపట్నం మండలం పల్లపట్ల గ్రామంలో అకాల వర్షాలకు నష్టపోయిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా - ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి-నిజాంపట్నం, బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా నిజాంపట్నంలో ఈ నెల 16న ముఖ్యమంత్రి జగన్ పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులతో బుధవారం సమీక్షించారు. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా నగదు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సభాస్థలి ప్రాంగణాన్ని, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించి తీసుకోవలసిన భద్రతా చర్యల గురించి పోలీస్ అధికారులతో సమీక్షించారు. ముందుగా జిల్లా ఎస్పీ హెలీప్యాడ్ ప్రాంతాన్ని, కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని, సభాస్థలి ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ ప్రాంగణంలోకి వివిపిలు, సామాన్య ప్రజలు వెళ్లే మార్గాలు ఎటువైపు ఏర్పాటు చేయాలి, కంట్రోల్ రూమ్‌ను, వివిపి వాహనాల



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి మేరుగ, ఎంపీ మోపిదేవి, ఎస్పీ

పార్కింగ్, సభా ప్రాంగణానికి వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఎక్కడ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉంటాయి అనే పలు విషయాలను గురించి అధికారులకు తగు సూచనలు తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతంలో భద్రత ఏర్పాట్ల గురించి, ముఖ్యమంత్రి ప్రసంగించే సభా వేదిక ఏర్పాటు దగ్గర తీసుకోవలసిన భద్రత చర్యల గురించి, వివిఐపి /వివిపి వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో బాపట్ల అడిషనల్ ఎస్పీ పి మహేష్, రేపల్లె డిఎస్‌పి టిమురళీకృష్ణ, ఏఆర్ డిఎస్‌పి ఎండి హెచ్ ప్రేమ్‌కుమార్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, రేపల్లె రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ శివశంకర్, రేపల్లె సిఐ ఎస్ విజయచంద్ర, వేమూరు సిఐ వెంకటేశ్వరరావు, అడ్మిన్ ఆర్ఐఎల్ మన్మధరావు, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మెగా కంటి వైద్య శిబిరానికి 182 మంది హాజరు

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలు వారు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 182 మంది రోజులు హాజరైనట్లు వైద్య శిబిర సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు తెలిపారు. ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఎంపిటీసీ కామేపల్లి నాగేంద్రమ్మ, గ్రామ సర్పంచ్ గోరంట్ల పద్మావతి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గడ్డం విజయలక్ష్మి రోగులందరిని పరీక్షించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేశారు. ఈ వైద్యశిబిరంలో సుమారు 50 మంది పేషంట్లను శుక్లాల ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. గురువారం రోజున కిమ్స్ హాస్పిటల్ వారు ఉచితంగా బస్సు ఏర్పాటు చేసి



వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వారందరినీ ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి సర్జరీ నిర్వహించి మరలా తీసుకొని వచ్చి వదిలి పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తమ సహాయ సహకారాలు అందించారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పి కాలేషావలి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-అద్దంకి

స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం మూడో రోజు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి తాళ్లూరి బాబూరావు విద్యార్థులందరికీ నోట్ బుక్స్, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు పిల్లలకు మ్యాథమెటిక్స్ క్విజ్, ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్, ఇంగ్లీష్ గ్రామర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాఠకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథ పాలకుడు చుండూరు సుగుణరావు



వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'ను వినియోగించుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జగనన్నకి చెబుదాం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్నకు చెబుదాం పోర్టల్‌ను మంగళవారం ప్రారంభించారన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలు తెలుపుకోవడానికి 1902 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌కు అర్జీలు జిల్లా స్థాయికి వస్తాయన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో వచ్చిన అర్జీలు పరిశీలించడానికి డివిజన్, మండల స్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజానీకం తమ సమస్యల పరిష్కారం కోసం 1902 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న యూటీఫ్ నాయకులు

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-పిట్లలవానిపాలెం

ఇటీవల పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన షేక్ ఖదీ(577) తండ్రి షేక్ జిలాని, ద్వితీయ స్థానం పొందిన షేక్ జాస్మిన్ (574) తండ్రి షేక్ బాజీ ఇరువురిని యుటిఎఫ్ పిట్లలవానిపాలెం మండల శాఖ పక్షాన అభినందించారు. వీరిద్దరూ నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చందోలులో చదువుకొని మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలవడం ఎంతో గర్వకారణమని భవిష్యత్తులో వారు ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి స్థానాన్ని సంపాదించాలని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎండి రహంతుల్లా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జామియా మజిద్ ఇమామ్ మహమ్మద్ ఎహతియాత్, జిల్లా శాఖ ఆడిట్ కమిటీ సభ్యులు సయ్యద్ హబీబ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి రఫీబుద్దీన్, సయ్యద్ ఖాసిం, సయ్యద్ రఫీ, ఎండి అక్రం ఘోరీ, ఎండి సులేమాన్ బేగ్ పాల్గొన్నారు.



షటిల్ క్యాంప్ విద్యార్థులతో రోటరీ అధ్యక్షులు డాక్టర్ బాబూరావు

సమ్మర్ షటిల్ బ్యాడ్మింటన్ క్యాంప్

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండోర్ స్టేడియంలో సమ్మర్ షటిల్ బ్యాడ్మింటన్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బాబూరావు అన్నారు. సమ్మర్ షటిల్ బ్యాడ్మింటన్ క్యాంపును నెల రోజులపాటు కోచ్ ప్రసాద్ పరిరక్షణలో ఉచితంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ క్యాంపు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులందరూ దీనిని సద్వినియోగం చేసుకుని సమ్మర్ షటిల్ బ్యాడ్మింటన్ క్యాంపులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పోలుదాసు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి యాదవుల సొత్తు

పెనమలూరు ఎమ్మెల్యే కొలుసుల పార్థసారథి


మాట్లాడుఉతున్న పెనమలూరు ఎమ్మెల్యే కొలుసుల పార్థసారది

ప్రజాశక్తి-పిసిపల్లి

కనిగిరి ఎవరి సొత్తు కాదని, యాదవుల సొత్తు అని తిరిగి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను గెలిపించాలని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసుల పార్థసారధి తెలిపారు. పాలేటిగంగమ్మ తిరునాళ్ల ముగింపు సందర్భంగా కాటమరాజు విగ్రహాన్ని బుధవారం ఆవిష్కురించారు. ఈ సందర్భంగా పార్థసారథి అనగారిన వర్గాలకు యాదవులు అండగా ఉంటారన్నారు. జగన్ సిఎం అయిన తరువాతనే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరిగిందన్నారు. జగన్ ఇచ్చే సంక్షేమ పథకాలు పేదల కళ్ళల్లో వెలుగులు నింపాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎక్కువ పదవులు ఇచ్చింది కూడా జగన్మోహన్‌రెడ్డేనన్నారు. తిరుపతిలో ఏడుకొండల స్వామి గుడి మొదట తలుపులు తీసే సన్నిధి గొల్ల వంశపార్యంపరం హక్కు కల్పించి సన్నిధి యాదవులుగా పేరు మార్చిన ఘతన జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు.

టిటిడి ఛైర్మన్‌గా త్వరలో జంగా కృష్ణమూర్తికి అవకాశం

టిటిడి ఛైర్మన్‌గా జంగా కృష్ణమూర్తికి అవకాశం కల్పించనున్నట్లు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రాతెలిపారు. ప్రతి జిల్లాలో యాదవ భవన్‌ను ఏర్పాటు చేసి వారి విద్యాసౌకర్యాలు కల్పించాలన్నారు.

ముస్లిం ఆటలు సాగనివ్వం

రామకృష్ణయాదవ్ (హిమాలయ స్వామి) మాట్లాడుతూ 6వ శతాబ్ధం వరకూ భారతదేశంలో ముస్లింలు లేరని, ప్రస్తుతం వారి సంఖ్య పెరిగిందని, వారి ఆటలు సాగనివ్వమని సభాముఖంగా హెచ్చరించారు. కాటమరాజు గొప్పతనం గురించి ప్రసంగించారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ జగన్ పాదయాత్ర పాలేటి గంగమ్మ గుడి వద్ద నుంచి కనిగిరి నియోజకవర్గంలో ప్రవేశించినట్లు తెలిపారు. వెనుకబడిన వర్గాల వారికి జగన్ సంక్షేమ పథకాలు అందించాలరని గుర్తు చేశారు.

భోజనం అందక అవస్థలు

బహిరంగ సభ పూర్తయ్యేంత వరకు ఉన్న వారికి భోజనం దొరకక అవస్థలు పడ్డారు. భారీ ఎత్తున ఖర్చు చేసి భోజనాలు ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణ సక్రమంగా లేక భోజనం అందరికీ అందలేదు. దీంతో చాలా మంది ఎండ అధికంగా ఉండడంతోపాటు భోజనం, నీటి వసతి సక్రమంగా దొరకకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పెన్నా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. మొదట బొల్లెవులతో ఊరేగింపుగా వచ్చి గంగా జలంతో కాటమరాజు విగ్రహాన్ని శుద్ధి చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు యాక వెంగళరావు, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పొంకం ఏడుకొండలు, లక్ష్మక్కపల్లి సర్పంచి మచ్చా మాలకొండయ్య, వైసిపి యూత్ నాయకులు మేకల మాల్యాద్రి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, నలగంగు శ్రీను, జెసిఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం, జిల్లాపరిషత్ మాజీ ఛైర్మన్ కాటం అరుణమ్మ, గంగమ్మ గుడి ధర్మకర్త బొడ్డుబోయిన బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న అశోక్‌బాబు

ఆసుపత్రి అభివృద్ధికి కృషి

వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ వైద్యశాలను అభివద్ధి చేస్తామని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం పరిశీలించారు. అనంతరం డాక్టర్ చైతన్య కష్ణతో సమావేశమై ఆసుపత్రి పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడున్న పరిస్థితులపై పూర్తి నివేదికను తీసుకొని జిల్లా వైద్య శాఖ అధికారులతో మాట్లాడారు. శింగరాయకొండ ఆసుపత్రి అభివద్ధికి ఓ సమావేశం నిర్వహించి అన్ని సమస్యలపై చర్చించాలని సూచించారు. ఆసుపత్రి అభివద్ధి కావాల్సిన ప్రణాళికను వైద్య సిబ్బంది తయారు చేసి. నివేదికను అందజేయాలని తెలిపారు. ఆసుపత్రి కోసం తాను పూర్తిగా సహకారం అందిస్తాని తెలిపార. రాత్రిపూట వాచ్‌మెన్‌క తానే జీతం ఇచ్చే విధంగా చూస్తామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు. రోగులు ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉమ్మడి కుటుంబాల వారధి 'కవర్తపు'

- నేడు ఒంగోలులో సంతాప సభ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్


కవర్తపు శ్రీనివాసరావు (ఫైల్)

కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమవుతున్న ఆధునిక సమాజంలో 60 ఏళ్ళుగా తమ కుటుంబాలను ఉమ్మడి కుటుంబంగా నిర్వహించటంలో ముందున్నారు కవర్తపు శ్రీనివాసరావు. స్వాతి పైప్స్ అధినేతగా ఆయన ఒంగోలు నగరంతో పాటు జిల్లా ప్రజలకు సుపరిచితులే. సరిగా 33 ఏళ్ళ క్రితం చిన్న పరిశ్రమగా స్థాపించిన స్వాతి పైప్స్ నాలుగు కంపెనీల స్థాయిలో విస్తరించటం వెనుక ఆయన సోదరుడు బాలకృష్ణారావుతో పాటు ఐదు కుటుంబ సభ్యులు ఉన్నప్పటికి తెర ముందు కనిపించేది కవర్తపు శ్రీనివాసరావే. ఆయన ఇటీవల అస్వస్థతకు గురై గత నెల 27న మరణించారు. కవర్తపు శ్రీనివాసరావు సంతాప సభ గురువారం ఒంగోలులో జరగనున్న సందర్భంగా ఆయన జీవిత విశేషాలు మననం చేసుకుందాం.

కవర్తపు శ్రీనివాసరావు టంగుటూరులో 1942 డిసెంబర్ 15న కవర్తపు పెదనరసింహులు, ఆదిలక్ష్మమ్మ ఆరుగురు సంతానంగా జన్మించారు. తొలుత వస్త్ర వ్యాపారంలో ఉన్న వీరు 1955 ప్రాంతంలో పాలిథిన్ కవర్ల ప్రారంభ దశలో నెల్లూరులోని వారి బంధువుల స్ఫూర్తితో ఒంగోలులో 'స్వాతి ఎంటర్‌ప్రైజెస్' పేరున పాలిథిన్ కవర్ల యూనిట్ ప్రారంభించారు. 1990 ప్రాంతంలో ప్రకాశం జిల్లాలో తీవ్రమైన దుర్భిక్షం నెలకొంది. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి – వాటర్ షెడ్స్ ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించారు. దీనికి సంబంధించి ప్లాస్టిక్ పైపులు విరివిగా అవసరం అయ్యేవి. నంద్యాల, హైదరాబాద్ ప్రాంతం నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి. ఈ పరిస్థితులు గుర్తించిన కవర్తపు శ్రీనివాసరావు దక్షిణ బైపాస్ రోడ్డులో జాతీయ రహదారి పక్కన పొగాకు గోదాములు పైపుల తయారీ యూనిట్‌ను నెలకొల్పారు. పైపులకు డిమాండ్ పెరగటంతో ఉత్పత్తి సామర్థ్యం అంచెలంచెలుగా విస్తరింపజేశారు. మూడు దశాబ్ధాల కాలంలో 4 యూనిట్లుగా విస్తరింపచేయటంలో ఆయన పాత్ర కీలకం. కంపెనీకి అనుబంధంగా యరజర్లలోనూ స్వాతి పాలిమర్స్– స్వాతి శ్రీ ప్లాస్టిక్ పేర స్థాపించారు. ప్రస్తుతం ఈ కంపెనీలలో 100 కుటుంబాలు ఉపాధి పొందుతున్నారు. కవర్తపు శ్రీనివాసరావు స్వతహాగా కళాకారుడు. కళాకారులను ప్రోత్సహించటంలో ఆయన ముందు ఉంటారు. ఆయన తల్లి పేరున కవర్తపు ఆదిలక్ష్మమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరుతో ప్రతి సంవత్సరం పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివే ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారు. ఆయన కుమారులలో ఒకరు వైద్యునిగా విదేశాలలో స్థిరపడగా, మరొకరు వ్యాపార వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. ఆయన సోదరుడు బాలకృష్ణారావు కంపెనీ నిర్వహణ బాధ్యతలు చూస్తుంటారు. 60 ఏళ్ళుగా ఉమ్మడి కుటుంబాన్ని నిర్వహించటంలో అన్నయ్య కవర్తపు శ్రీనివాసరావు పాత్ర తమకు ఆదర్శమని తమ్ముడు బాలకృష్ణారావు తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

యర్రగొండపాలెం : వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా యర్రగొండపాలెండ శాఖా గ్రంధాలయంలో విద్యార్థులకు అగ్ని మాపక అధికారి సిహెచ్ రవిబాబు అగ్ని ప్రమాదా నివారణపై డుథదీరవ అవగాహన కల్పంచారు. . ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి పడకుండా నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో వివరించారు. అగ్నిని నియంత్రించడం, తమను కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకురాలు కటికల ఝాన్సీ, ఎఎస్ఓ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎస్ఎల్ సేవలను మెరుగుపరచాలి

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్


మాట్లాడుతున్న ఎంపీ మాంగుట

బిఎస్ఎన్ఎల్ ద్వారా జిల్లాలోని ప్రజలకు మెరుగైన 4జి సేవలను అందించాలని టిఎసి ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో టెలికం అడ్వయిజరీ కమిటీ 2వ సమావేశం బుధవారం నిర్వమించారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ కేంద్ర ప్రభుత్వ సంస్థ అని, ఈ సంస్థకు అవసరమైన నిధుల కేటాయింపులపై కేంద్ర టెలికం, కమ్యూనికేషన్ మంత్రి పార్లమెంట్‌లో చెబుతుంటారన్నారు. యువత ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే వైఫై బ్రాడ్ బ్యాండింగ్ సేవలను మరింత మెరుగు పరచాలన్నారు. ప్రైవేట్ ఆపరేటర్ల నుంచి పోటీని తట్టుకొని బిఎస్ఎన్ఎల్ ముందుకు సాగుతూ రెవెన్యూ పెంచుకోవాలని సూచించారు. అందరూ కలసి కట్టుగా బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి పాటుపడాలని, ఇందుకు ఉద్యోగులు ఎగ్జిక్యూటివ్ కష్టపడి పనిచేయాలని సూచించారు. బిఎస్ఎన్ఎల్ ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఒంగోలు ఎస్ఎస్ఎ విజయవంతంగా నిర్వహిస్తున్న జనరల్ మేనేజర్ శ్రీధర్‌ను అభినందించారు. గుంటూరు బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో 4జి సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసు కొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో గుర్తించిన 271 సైట్లలో 4జి సేవలు సంవత్సర కాలంలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలలో సైతం 4జి సేవలు తీసుకొస్తామన్నారు. ఒంగోలు ఎంపీ సూచించినట్లు తాము కొత్తగా ఎంపిక చేసిన 22 గ్రామాలలో 4జి సేవలు సంవత్సర కాలంలో అందుబాటు లోకి తెస్తామన్నారు. అందరి సహకారంతో బిఎస్ఎన్ఎల్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. సమావేశంలో టిఏసి సభ్యులు రవీంద్ర బాబు, జానీ, బిఎస్ఎన్ఎల్ అధికారులు తదితనేలే పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ కాషాయీకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యా వ్యవస్థను కాషాయీకరణ చేస్తున్నారని ఎంపిజె ఫౌండర్ మెంబర్ పఠాన్ ఖాసింఖాన్ ఆరోపించారు. విద్యా వ్యవస్థను కాపాడాలని కోరుతూ ఎంపిజె ఆధ్వర్యంలో డిప్యూటీ తహశిల్దార్ ఉప్పలపాటి విజయభాస్కర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా పఠాన్ ఖాసింఖాన్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా విద్యా వ్యసస్థను కాషాయీకరణ చేయడమే తమ లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. ముఖ్యంగా భారతదేశ చరిత్రను మార్చే ప్రయత్నం చేస్తుండటం చాలా ఖండించదగ్గ విషయం అని తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ హిందూ, ముస్లిం ఐక్యత కోసం ప్రయత్నం చేసిన సందర్భంగా కాషాయ వ్యక్తి నాధురాం గాడ్సే ఆయనను హత్య చేసినందుకు అతని మాతసంస్థ ఆర్ఎస్ఎస్‌ను నిషేధం విధించిన చరిత్రను తీసివేయడం జరిగిన సంగతి మరవక ముందే నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ప్రచురించిన 11వ తరగతి పొలిటికల్ సైన్స్ పాఠ్యపుస్తకంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మరియు భారతదేశ మొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబ్దుల్ కలాం అజాద్‌తో పాటు పదవ తరగతి జీవశాస్త్రం నుండి డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని తొలగించినట్లు తెలిపారు. అలాగే స్వాంతత్ర్యం కోసం బలి అయిన భగత్‌సింగ్ చరిత్రను కర్నాటక బిజెపి ప్రభుత్వం పాఠ్యపుస్తకాల నుంచి తొలగించి ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ ప్రసంగాన్ని చేర్చాలనుకోవడంతో ప్రజాగ్రహం పెల్లుబికడంతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్ని వచ్చిందని చెప్పారు. దీనిని బట్టి బిజెపి కాషాయికరణ, కుటిలనీతి ప్రస్ఫుటమైందని తెలిపారు. ఇప్పటి వరకు అన్ని రంగాలను భ్రష్టు పట్టించిన కాషాయ పాలకులు దేశచరిత్ర, విద్యారంగానికి కూడా మతం రంగు పులిమి కాషాయికరణ చేయడాన్ని మేధావులు, చరిత్రకారులు, ప్రజాస్వామ్య వాదులు ముక్త ఖంఠంతో ఖండించాలని చెప్పారు. భారతరాజ్యాంగం ఎంత ప్రమాదంలో వుందో మేధావులు ఆలోచించి మతోన్మాద, ఫాసిస్టు శక్తుల నుండి దేశాన్ని సంరక్షించుకోవలసిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షుడు షేక్ షేక్షావలి, ప్రధాన కార్యదర్శి తోటా రామకృష్ణ, కార్యకర్తలు షేక్ రహిమాన్, సయ్యద్ షకిల్, ఇలియాజ్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

17న మండల సమావేశం

ప్రజాశక్తి-దర్శి

ఈనెల 17న ఉదయం 10 గంటలకు తాళ్ళూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల గిరిజన గూడెంలో పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. గర్భిణీలు, చిన్నారులకు వ్యాక్సిన్‌లు వేశారు. చర్మ వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందించారు. రక్తహీనతతో బాధ పడుతున్న రోగులకు ఐరన్ మాత్రలు, టానిక్‌లు, ప్రొటీన్ పౌడర్లు అందజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వినియోగించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సిబ్బంది బాషా, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, జ్యోతిరాణి, సుజాత, శ్రీనివాసరావు, జానారెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని అన్ని మార్గాల్లో బుధవారం ఎస్ఐ కోటయ్య ఆధ్వర్యంలో వాహనాల తని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కోటయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దష్ట్యా అపరిచితులను ఎవరిని వాహనాల ద్వారా తీసుకు వెళ్లవద్దని తెలిపారు. అదేవిధంగా నిషేధిత పదార్థాలను కూడా వాహనాల ద్వారా రవాణా చేయకూడదన్నారు. అలా చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కారు నడిపేవారు సైతం సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మోటారు సైకిల్‌పై వెళ్లేవారు హెల్మెట్ తప్పకుండా వినియోగించాలన్నారు. అలా చేయని యెడల జరిమానా విధిస్తామన్నారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించి పంపించారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి- పెద్ద దోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్‌రెడ్డి అనే విద్యార్థి మోడరన్ పెంటాథ్లన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ 800 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రంలో ద్వితీయ స్థానాన్ని సాధించి రజిత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన హర్షవర్ధన్‌కు ఎంఇఒ మస్తాన్ నాయక్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ప్రతిభా కళాశాలలో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కన్వీనర్ ప్రిన్సిపల్ ఎం.చిట్టిబాబు తెలిపారు. ఎంపిసి, బైపిసి, సీఈసీ గ్రూపులలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపిసిలో 40 సీట్లు, బైపిసిలో 40 సీట్లు, సీఈసీలో 40 సీట్లు ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఏప్రిల్ 2023లో పదవ తరగతి ఉత్తీర్ణులైన ఎస్టీ (పిటిజి) విద్యార్థులు ప్రవేశానికి అర్హులని చెప్పారు. ప్రథమ సంవత్సరంలో ప్రతి గ్రూపులోనూ ఓసీకి ఒకటి, బీసీకి ఒకటి, ఎస్సీకి ఒక సీటు చొప్పున సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. పిటిజి విద్యార్థులతో నింపిన తరువాత మిగిలిన సీట్లు ఇతర విద్యార్థులతో నింపబడతాయన్నారు. దరఖాస్తులను ఈ నెల 31వ తేదిలోపు సమర్పించవచ్చునని ఆయన తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ జగనన్న కాలనీలో ఇంటి స్థలం మంజూరైన ప్రతి ఒక్కరూ గృహ ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధి కారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా పేదల జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు మంజూరు చేసిన ఘనత ఉందని. అదే రీతిలో గృహ నిర్మాణాలు కూడా చేపట్టేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహ నిర్మాణాలు చేయించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.



మాట్లాడుతున్న అశోక్‌బాబు

లబ్ధిదారులకు అధికారులు వాలంటీర్లు అవగాహన కల్పించాలని అధికారులు. శింగరాయకొండ లోని కందుకూరు రోడ్డు వద్ద జగనన్న కాలనీలో పట్టాలు తీసుకున్న లబ్ధిదారులతో గురువారం భారీ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి.గృహ నిర్మాణాలపై అవగాహన కల్పి స్తామని తెలిపారు. రెవెన్యూ అధికారులు శింగరాయకొండ మండలంలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై సమగ్రమైన నివేదిక తయారు చేసే ఇవ్వాలని సూచించారు. జగనన్న కాలనీలో కూడా ఖాళీ వివరాలను తయారు చేయాలన్నారు. ఉద్యోగులు ఎవరికి భయ పడాల్సిన అవసరం లేదని తప్పు చేస్తేనే భయ పడాలన్నారు. తప్పు చేయకుండా ఎవరికి భయపడొద్దని ఆయన అన్నారు. శింగరాయకొండ మండలంలో ప్రతి పేదవాడికి న్యాయం చేయాలన్న ఉద్దేశంతో జగనన్న కాలనీలో అందరికీ పట్టాలు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపిపి కట్టా శోభారాణి, ఎంపిడిఒ షేక్ జమీ ఉల్లా , తహశీల్దార్ ఉష, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వర్లు ,పంచాయతీరాజ్ ఎఇ కోటా శ్రీహరి, ఎపిఒ సుధాకర్, ఎటిఎం జయరాజ్ ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : దద్దాల

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ తెలిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అందుకు నిదర్శనమే హనుమంతునిపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించడమేనన్నారు. అనంతరం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన 11 మంది విద్యార్థులకు డాక్టర్ దద్దల నారాయణ పుట్టినరోజు సందర్భంగా ప్రతి విద్యార్థికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పెద్దిరాజు, బిటిఎ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు. ఎంపిటీసీలు ఉడుముల సుబ్బారెడ్డి, నారాయణస్వామి, కత్తి తిరుపాలు, వెంగయ్య, ఉపసర్పంచి కత్తి కిషోర్, ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు



విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్న దద్దాల నారాయణ


తదితరులు పాల్గొన్నారు. **కనిగిరి :** హనుమంతునిపాడు జడ్‌పిటిసి ,పారిశ్రామికవేత్త డాక్టర్ దద్దాల నారాయణ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానుల నడుమ ఆయన కేక్‌కట్‌చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పట్టణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిటిఎ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బయ్య సేవలు అనుసరణీయం

కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

రావూరి వెంకటసుబ్బయ్య సేవలు అనుసరణీయమని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. స్థానిక చెల్లెమ్మతోటలోని వెంకట సుబ్బయ్య స్వగృహం వద్ద బుధవారం సంస్మరణ సభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావూరి వినీల ఫౌండేషన్ చైర్మన్‌గా వెంకటసుబ్బయ్యకు



వెంకటసుబ్బయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

ఈ ప్రాంత ప్రజలతో విడదీయరాని బంధం ఉందన్నారు. ఫౌండేషన్ ద్వారా అనేక ప్రజోపహిత కార్యక్రమాలు చేపట్టి పేదల గుండెల్లో వెంకటసుబ్బయ్య చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు – సువర్చల దంపతులు, సిపిఎం టంగుటూరు మండల కన్వీనర్ వేసుపోగు మోజెస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి రాము, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, మాజీ సర్పంచి బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి నర్రా జగదీష్ బాబు, జరుగుమల్లి మండల టిడిపి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, వార్డు సభ్యుడు కామని వెంకట్రావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పలువురు ప్రముఖులు, జిల్లా నలుమూలల నుంచి పలువురు నాయకులు విచ్చేసి వెంకటసుబ్బయ్య చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు.

ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ జాలమ్మ తల్లి దేవస్థానం 10వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త దాసరి యానాదిరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. జివిఆర్ ఫ్యాక్టరీ అధినేత గ్రంధి చల్లారావు లక్ష్మీ రాధిక ఆధ్వర్యంలో అన్నదాన ం నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక జలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీమకుర్తి కష్ణ, కూనపురెడ్డి, వెంకట సుబ్బారావు, ఇమ్మడి శెట్టి రామారావు, కనిగిరి వెంకటేశ్వర్లు, రావులపల్లి వెంకట్రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు అందజేత

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రామచంద్రాపురం గ్రామ రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులకు 7,50,000 విలువైన ట్రాక్టరు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ బాలక్రిష్ణ నాయక్. రైతు భరోసా కేంద్రం కన్వీనరు బాదం నాగిరెడ్డి, రైతు భరోసా కేంద్రం విహెచ్ఎ కోటేశ్వరరావు నాయక్, కష్టమర్ హైరింగ్ సెంటర్ గ్రూపు సభ్యులు, రామచంద్రాపురం, యర్రఒబనపల్లి వైసిపి నాయకులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయసేకరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

బూదవాడ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్104-పిలో కృష్ణసాయి గ్రానైట్స్ క్వారీయింగ్‌కై పర్యావరణ అనుమతుల మంజూరు కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. రామతీర్థంలోని ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు పాల్గొని ఆయా గ్రామాల ప్రజల నుంచి అభిప్రాయాలను నమోదు చేశారు. క్వారీయింగ్ వలన పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణసాయి గ్రానైట్స్ ప్రతినిధి శిద్దా భరత్ మాట్లాడుతూ బూదవాడ పంచాయతీ వారికి పర్యావరణ రక్షణ కోసం ట్రాక్టరును బహూ కరిస్తామన్నారు. చెట్లను విస్తృతంగా నాటడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూదవాడ, ఆర్ఎల్‌పురం, చీమకుర్తికి చెందిన పలువురు తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రంలో పర్యావరణశాఖ ఇఇ నాగిరెడ్డి,తహశీల్దార్ పిన్నిక మధుసూదనరావు, బూదవాడ పంచాయతీ సర్పంచి మరియమ్మ, విటిసి కార్యదర్శి సుదర్శనరెడ్డి, కృష్ణసాయి గ్రానైట్స్ కంపెనీ మేనేజర్లు మురళీమోహనరావు, కమలాకర్,రాజా, ప్రసాదరెడ్డి, శ్రీను,మలినేనివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వాన్ని అలవరచుకోవాలి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం ● ఉత్సాహంగా ముగిసిన సమ్మర్ కిడ్ క్యాంప్

ప్రజాశక్తి అద్దంకి

ప్రశ్నించేతత్వాన్ని ప్రతి విద్యార్థి నేర్చుకోవాలని, తద్వారానే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం అన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కాలేజ్‌లో గత వారం రోజుల నుంచి జరుగుతున్న సమ్మర్ కిడ్ క్యాంప్ బుధవారం ఉత్సాహంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ సమాజం కోసం జెవివి కృషి చేస్తుందని, అందులో భాగంగా చెకుముకి ద్వారా పిల్లలకు సైన్సు బోధించడం, సైన్స్ మొబైల్ ల్యాబ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ప్రయోగాలకు ప్రాధాన్యత కల్పించడం, చెకుముకి టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికి తీయడం కార్యక్రమాలతోపాటు ఇటువంటి సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంకల్పం, పట్టుదల, కషి ఉంటే ప్రతి విద్యార్థి విజయాలు సాధిస్తారని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్తయ్య అన్నారు. మూఢనమ్మకాల నుంచి సమాజాన్ని చైతన్యవంతం చేయటంలో జెవివి ముందుంటుందని



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దశ్యం

ఆయన ప్రశంసించారు. భౌతికంగా జరిగే ప్రతిదీ కారణంతోనే జరుగుతుంటుందని, దానిని గుర్తించడం ద్వారానే విద్యార్థుల్లో చైతన్యం పెరుగుతుందని అన్నారు. మాతృభాషకు ప్రాధాన్యం ఇస్తూనే ఇతర భాషలను నేర్చుకోవాలని, చదువుతోపాటు ఆటలు పాటల్లో ముందుండాలని విద్యార్థులకు సూచించారు. గత ఆరు రోజుల్లో క్రాఫ్ట్ క్లాసు, సైన్స్ క్లాసు, పాటలు, డాన్స్, బూమర్ వెపన్, సైన్స్ ఎక్స్‌పరిమెంట్స్, కథలు వంటి అంశాలు తమకు బాగా నచ్చాయని, ఇవి తమకు బాగా ఉపయోగపడతాయని భావిస్తున్నామని ముగింపు సందర్భంగా విద్యార్థులు చెప్పారు. జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు మనం త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించడం మొదటిసారైనా 40 మంది విద్యార్థులు ఈ శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. వివిధ రంగాలలో నైపుణ్యం ఉన్న టీచర్లు, ప్రముఖులు పాల్గొని పాఠ్యాంశాలను బోధించారని ఆయన అన్నారు. రాబోయే కాలంలో మరింత నాణ్యంగా, శిబిరం ఎక్కువ రోజులు నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా రంగాల బాధ్యులు కే రఘుచంద్, జి వెంకట్రావు, ఎం సుబ్బారావు, చంద్రశేఖర్, పోతురాజు, తంగిరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకం ఆకట్టుకుంది. కార్యక్రమానంతరం శిక్షణ శిబిరంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు బహమతులను అందజేశారు. ఈ క్యాంపులో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

13న ఎమ్మెల్సీ లక్ష్మణరావు గంగవరం రాక

ప్రజాశక్తి-పంగులూరు

"విద్యారంగంలో మార్పులు ఎవరికోసం?" అనే అంశంపై ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు, ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో జరిగే చర్చా వేదిక కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు హాజరవుతున్నట్లు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గంగవరం ప్రాంత ఆరోగ్య సంక్షేమ వేదిక నాయకులు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అమరజీవి దాచూరి రామిరెడ్డి స్మారకార్థం గంగవరంలోని మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో ఈ చర్చా వేదిక జరుగుతుందని, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పంగులూరు మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తోట వెంకట నరసింహారావు, గొట్టిపాటి శివన్నారాయణ, గంగవరం ప్రాంత ఆరోగ్య సంక్షేమ వేదిక కమిటీ బాధ్యులు తలపనేని రామారావు తెలిపారు. ఈ కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో అనూహ్యమైన మార్పులు తీసుకొస్తున్నాయని, అభివృద్ధి పేరుతో జరుగుతున్న మార్పులు సమాజాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయని అన్నారు. పాఠ్యాంశాలలో సమాజానికి అవసరమైన అనేక విషయాలను తొలగించి, వాటి స్థానంలో మతపరమైన, వివాదాస్పదమైన అంశాలను ముద్రించి, భావితరాలను, వారి భవిష్యత్తును పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యారంగంలో వస్తున్న ఈ మార్పులు ఎవరికోసం చేస్తున్నారని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. పై అంశాలపై జరిగే చర్చే వేదికలో శాసనమండలి సభ్యులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారని, ఈ చర్చా వేదికకు ఉపాధ్యాయులు, విద్యావంతులు, మేధావులు, సామాజిక చైతన్యవంతులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

7న సమూహ దేవస్థానాల ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల మండలం కొండుబొట్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సమూహ దేవస్థానాల (గ్రూప్ ఆఫ్ టెంపుల్స్)ను జూన్ 7న ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శాసనమండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విలేకరులకు తెలిపారు. బుధవారం కేబీపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మారెడ్డి మాట్లాడారు. ప్రారంభోత్సవానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ హాజరవుతారని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు పాల్గొంటారని తెలిపారు. గుంటూరు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నుండేగాక జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొంటారని ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు.



చుండూరులో ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మంత్రి నాగార్జున

మృతుల కుటుంబాలకు బీమా సాయం అందజేత

ప్రజాశక్తి-వేమూరు

చుండూరు మండలం పరిధిలో వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు బుధవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున చేతుల మీదుగా చెక్కులు అందజేశారు.

మూడు మృతుల కుటుంబాలు, 9 మంది వివిధ ప్రమాదాలలో గాయపడిన వారికి ఈ బీమా సొమ్మును అందజేశారు. వైఎస్ఆర్ బీమా పథకం కింద వీటి అందించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులతో మేధస్సు: డాక్టర్ సుబ్బారావు

ప్రజాశక్తి-చీరాల



జేవివి శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్న డాక్టర్ హైమా సుబ్బారావు

జన విజ్ఞాన వేదిక విద్యార్థుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన, వినోద శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని రెడ్ క్రాస్ చైర్మన్, డాక్టర్ హైమా సుబ్బారావు అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక చీరాల డివిజన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి విజ్ఞాన శిక్షణ, వినోద కార్యక్రమాలను జెవివి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా హైమా డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు హాజరై ప్రారంభించారు. విద్యార్థులందరూ శాస్త్రి ఆలోచనలతో చదువులు కొనసాగిస్తూ మూఢనమ్మకాలను పారద్రోలాలని అన్నారు. జేవివి నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నేపథ్యంలో బాపట్లకు చెందిన మెజీషియన్ నాగేశ్వరరావు పలు రకాల మ్యాజిక్ షోల ద్వారా మొదటి రోజు చిన్నారులను ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూఢనమ్మకాలను పారదోలి వాస్తవాలను జనం ముందు ఉంచడమే సైన్స్ ముఖ్య ఉద్దేశం అన్నారు. మనం ప్రతిరోజూ కళ్లతో చూస్తున్నా సంఘటనలు నిజం కాదని, అది నిజమా కాదా అని ఎప్పుడైతే ఆలోచిస్తామో అప్పుడే మన భావాలన్నీ సైన్స్‌తో ముడిపడి ఉంటాయన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రత్యేక వేసవిజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నరని ఈ శిబిరాలు ఈ నెల 17 వరకు కొనసాగుతాయి.

సైన్స్ పట్ల, విజ్ఞానం పట్ల ప్రజలు చిన్నారులను చైతన్యం పరచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కుర్రా రామారావు, వీరాంజనేయులు, సుభాని, పిచ్చయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న కలెక్టర్

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

బాపట్ల కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-నిజాంపట్నం

నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, ప్రతి రైతును ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. నిజాంపట్నం మండలంలోని పల్లపట్ల పంచాయతీ, కూచినపూడి పంచాయతీల్లో వివిధ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా బుధవారం పంటను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మొక్కజొన్న వేరుశనగ వరి పంటలు రంగు మారినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి, మండల ఏవో వాగోలు బుష్, వివిధ శాఖల అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మండల పరిధిలోని పలు గ్రామాల్లో అపరిష్కతంగా ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జడ్పీ వైస్ చైర్ పర్సన్ చుండి సుజ్ఞానమ్మ తెలిపారు. మార్టూరు ఎంపిపి భూక్యా శాంతిబాయి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మండలంలోని అనేక గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు జరిగిన దష్ట్యా రోడ్ల ఎత్తు పెరిగి విద్యుత్ తీగలు కిందకు జారిన నేపథ్యంలో ఏర్పడిన విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని గ్రామ సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ నుంచి హాజరైన సబ్ ఇంజనీర్ కిరణ్ మాట్లాడుతూ.. గ్రామాలలో శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలు పునరుద్ధరణ, విద్యుత్ లైన్లు ఎత్తు పెంచడం కోసం ఇప్పటికే మండలం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ

మొత్తం మీద 150 స్తంభాలు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైనట్లు తెలిపారు. బొబ్బేపల్లి, ద్రోణాదుల గ్రామాలలో సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలతో పాటు, మిగతా గ్రామాలలో కూడా స్తంభాలను మార్చే ప్రక్రియ ప్రారంభిస్తామని, విద్యుత్ తీగలు కిందకు జారి ప్రమాదకరంగా ఉన్న గ్రామాలలో తక్షణమే లైన్‌మెన్‌లను పంపి సరిచేయిస్తామని కిరణ్ తెలిపారు. అనంతరం కోకిలపూడి సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ మాట్లాడుతూ చిలకలూరిపేట డిపో నుంచి కోలలపూడి గ్రామం మీదుగా పంగులూరు గ్రామానికి గతంలో ఉన్న బస్సును రద్దు చేశారని, గ్రామస్తుల అవసరాల దృష్ట్యా ఆ బస్సు సర్వీస్ తిరిగి పునరుద్ధరించాలని కోరారు. గ్రామంలో ఎస్‌సి కాలనీలో ఎంపిపి పాఠశాల ఆవరణలో 2015లో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేశారని, ఇప్పుడు అది శిథిలావస్థకు చేరిందని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పర్చూరు ఐసిడిఎస్ సిడిపిఓ గాదె సుభద్ర తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ వస్రాం నాయక్, ఎపిఓ లక్ష్మీనారాయణ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ఆయా సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ టివి కృష్ణకుమారి, ఇతర అధికారులు ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంట నష్టంపై మంత్రి సురేష్ సమీక్ష

మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా జిల్లాలో జరిగిన పంట నష్టంపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమీక్షించారు. జేడీఏ శ్రీనివాసరావు ద్వారా ఫోన్‌లో సమాచారం కోరిన మంత్రి యర్రగొండపాలెం ఏడిఏ కే నీరజ, వ్యవసాయ అధికారులతో నేరుగా సమీక్షించారు. ఇప్పటికే నమోదు చేసిన వివరాలకు రైతుల ద్వారా వస్తున్న సమాచారానికి వ్యత్యాసం ఉందని, మరోసారి క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. అధికారులుతెలిపిన సమాచారం వివరాలను మంత్రి వివరించారు. పంట కోత దశలో ఉండి నష్టం జరిగినట్లు గుర్తించిన వివరాలు ఇలా ఉన్నాయన్నారు. జిల్లాలోని 6 మండలాల్లో వరి 151.02 హెక్టర్లలో నష్టం జరిగిందన్నారు. అలాగే మొక్కజొన్న 20 హెక్టార్లలో, పత్తి 8 హెక్టర్లలో, మినుములు 20 హెక్టార్లలో, నువ్వులు 84 హెక్టార్లలో నష్టం జరిగినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ముండ్లమూరు, త్రిపురాంతకం, తాళ్లూరు, సిఎస్ పురం, పామూరు, పుల్లలచెరువు, బేస్తవారిపేట మండలాల్లోని 12 గ్రామాల్లో 283.02 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారుల ద్వారా అందిన సమాచారంగా మంత్రి వివరించారు. అయితే ఇంకా ఎక్కువ శాతం రైతులు నష్టపోయినట్లు తన దష్టికి వచ్చిందని చెప్పారు. వ్యవసాయ అధికారులు మరోసారి క్షేత్రస్తాయి పర్యటన చేసి వివరాలు నమోదు చేయాలని జేడీఏ శ్రీనివాసరావును మంత్రి సురేష్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఏడీఏ నీరజ, ఐదు మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సురేష్

సమ్మర్ క్యాంప్‌ను ఉపయోగించుకోండి

చిల్డ్రన్స్ క్లబ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ రమాదేవి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంపును ఉపయోగించుకోవాలని చిల్డ్రన్స్ క్లబ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ కోరడ్ల రమాదేవి పేర్కొన్నారు. ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ అధ్వర్యంలో ఈనెల 12 నుండి ఎల్‌బిజి భవన్ లో సమ్మర్ క్యాంప్ జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఎల్‌బిజి భవన్‌లో సమ్మర్ క్యాంప్ కు సంబందించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ఈ క్యాంప్ లో ఆటలు, పాటలు, డ్రాయింగ్, పెయింటింగ్, కార్టూన్, సెల్ఫ్ డిఫెన్స్, సైన్స్ తో సరదాలు, హేండ్ రైటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవడం, కొత్త విషయాలు తెలుసుకోవడం విద్యార్థులు మానసిక, శారీరక ఎదుగుదలకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు ఎస్.షమ్మి, బి.రాజ్యలక్ష్మి, మాలతి, కె రమాదేవి, గోవిందమ్మ, పి.కల్పన, సిహెచ్ వినోద్, కెఎఫ్ బాబు, టి.ప్రవీణ్ తితనేలే పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ రమాదేవి

రిమ్స్‌లో సంపూర్ణ సురక్ష కేంద్రం ప్రారంభం

ఒంగోలు కలెక్టరేట్ : హెచ్ఐవి/ ఎయిడ్స్ బాధితులకు అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందే విధంగా సంపూర్ణ సురక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యుబి.దాస్ పేర్కొన్నారు ఒంగోలు రిమ్స్ 116 వార్డులో ఏర్పాటు చేసిన సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతిథులతో మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, సెక్స్ వర్కర్స్ కు ఉచితవైద్య పరీక్షలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అప్పుడే సంపూర్ణ సురక్ష కేంద్రం లక్ష్యం నెరవేరుతుందన్నారు. అనంతరం సినార్డ్ స్వచ్ఛంద సంస్థ సమావేశ మంది రంలో కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ మహిళా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్ర ˘మంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి టీం సభ్యులు పూర్ణిమ పర్మర్, రాహుల్ అహుజా, ఎపి ఎయిడ్స్ నియంత్రణ మండలి ఏపీడీ డాక్టర్ కామేశ్వర్ ప్రసాద్, ఎయిడ్స్ నియంత్రణ మండలి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్, ఏపీ సెక్స్ కన్సల్టెంట్ జెడీ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. రాజ్యలక్ష్మి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా నిజాం పట్నంలో ఈ నెల 16న నిర్వహిస్తున్న ముఖ్య మంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు తుగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు. ముఖ్య మంత్రి పర్యటన నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం నిజాంపట్నంలోని వాసవీ కళ్యాణ మండపంలో అధికారులతో మంత్రి మేరుగు నాగార్జున, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఈ నెల 16న నిర్వహిస్తున్న మత్స్యకార భరోసా కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సందర్భంగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా విజయ వంతం చేయాలన్నారు. నిజాం పట్నంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హెలీ ప్యాడ్, సభా ప్రాంగణంలో బ్యారికేడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే ప్రజలకు తాగునీరు సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. తొలుత ముఖ్యమంత్రి సభ ఏర్పాటు. హెలీప్యాడ్ అనువైన స్థలాలను రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలసిల రఘురామ్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పివకుల్ జిందాల్ పరిశీలించారు.



మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

కలగా మిగిలిన 'ట్యాంక్‌బండ్' నిర్మాణం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ఏటా విస్తరిస్తోంది. జనాభా పెరుగుతోంది. దాంతో పాటు వాహనాల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. రాకపోకల సమయంలో ట్రాఫిక్ రద్దీ కూడా పెరిగింది. పెరుగుతున్న అవసరాల రీత్యా రహదారుల విస్తరణ కూడా అవసరం. ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోకపోవడంతో పెరిగిన ట్రాఫిక్ రద్దీతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మార్కాపురం చెరువు కట్ట రోడ్డు ప్రధానమైనది. దాన్ని ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తే పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా రహదారి విస్తరణతో ప్రమాదాలు నివారించే అవకాశం ఉంది. పదేళ్లుగా ట్యాంక్‌బండ్ నిర్మాణం కలగా మిగిలిపోతోంది.

మార్కాపురం పట్టణం నుంచి పొదిలి-ఒంగోలుతో పాటు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్‌కు రాకపోకలు సాగించేందుకు మార్కాపురం పట్టణ పరిధిలోని చెరువు కట్ట మార్గం ప్రధానమైనది. పట్టణ జనాభాకు తగినన్ని పార్కులు లేనందున చెరువు కట్ట రోడ్డు మార్గాన్ని ట్యాంక్‌బండ్ మార్గంగా విస్తరింపజేయాలని పదేళ్ల క్రితం ప్రతిపాదనలు పంపారు. పలుమార్లు పనులు మంజూరైనా నిధులు మంజూరు కావడం లేదు. గత ప్రభుత్వ కాలంలో శిద్దా రాఘవరావు రహదారులు మరియు భవనముల శాఖ మంత్రిగా ఉన్నారు. మార్కాపురం చెరువు కట్ట రోడ్డును ట్యాంక్‌బండ్ మార్గంగా అందంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఓ దశలో పని మంజూరైంది. నిధులు ఇవ్వడంలో జాప్యం జరిగింది. ఇంతలో ఎన్నికలు రావడంతో ట్యాంక్‌బండ్ నిర్మాణం వెనక్కిపోయింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 22 కోట్లతో ట్యాంక్‌బండ్ నిర్మాణం కోసం ఆమోదం లభించింది. నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో ఆ పని కూడా రద్దు కావడం జరిగింది. గత ఏడాది ట్యాంక్‌బండ్ కాకుండా కేవలం రహదారి విస్తరణ కోసం రూ. 11 కోట్లతో పని మంజూరు చేశారు. ఆ పని కూడా నేటికీ మొదలు కాలేదు. ఈ ఏడాదిలో విస్తరణ పనులైనా చేస్తారో లేదో ఆర్అండ్‌బి అధికారులు చెప్పలేకున్నారు.

ఇదే మార్గంలో రోజుకు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏడాదిలో పదికి పైగా ప్రమాదాలు జరుగుతున్నాయి. చెరువు కట్ట రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం... ఓ వైపు లోతట్టులో మాగాణి భూమి, మరో వైపు నీటితో నిండిన చెరువు కావడంతో ఈ మార్గంలో ప్రయాణం చేయాలన్నా చోదకులు, ప్రయాణికులు భయపడాల్సిందే. వీటికి తోడు రహదారికి ఇరువైపులా దట్టమైన కంపచెట్లు ఏపుగా పెరిగి ఉంటాయి. మూల మలుపుల్లో ఏ వాహనం వస్తుందో కూడా తెలియకుండా ఉంది. దీంతో ప్రమాదాలు అనేకం జరుగుతున్నాయి. వీలైనంత త్వరగా ట్యాంక్‌బండ్ నిర్మాణంతో చెరువు కట్ట రహదారిని అభివృద్ధి చేయాలని, పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పాలకులు ఆ దిశగా అడుగులు వేస్తారో... లేక ట్యాంక్‌బండ్ నిర్మాణం కలగా మిగుల్చుతారో చూడాలి మరి.!



చెరువు కట్ట రోడ్డు మార్గం ఇదే...